పత్రికా ప్రకటన - 2

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 25.07.2014

తెలంగాణ రాష్ట్రానికి అవసరమయ్యే విద్యుత్‌ను చత్తీస్‌గఢ్ నుండి తెచ్చుకోవాలని, వచ్చే ఐదేళ్ల కోసం రెండు వేల మెగావాట్ల విద్యుత్‌ను అక్కడి నుండి పొందాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు.

తెలంగాణలో విద్యుత్ లోటును పూడ్చుకొనే విషయంలో అనుసరించాల్సిన తక్షణ, మధ్యకాల, దీర్ఘకాల వ్యూహాలపై ముఖ్యమంత్రి శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. చత్తీస్‌గఢ్‌లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని, అక్కడ కావల్సినంత విద్యుత్ అందుబాటులో వుందని ముఖ్యమంత్రి చెప్పారు. అక్కడి నుండి విద్యుత్ తెచ్చుకొనేందుకు ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తయినందున వెంటనే చత్తీస్‌గఢ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనితో ఎమ్ఒయు చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా నుండి 1000 మెగావాట్ల విద్యుత్ తెచ్చుకొనేందుకు వీలుగా లైన్లు నిర్మించాలని ఇందుకోసం వెంటనే పిపిఎ కుదుర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. చత్తీస్‌గఢ్ నుండి 1500 మెగావాట్ల విద్యుత్ పొందేందుకు వీలుగా ప్రత్యేక లైన్లు నిర్మించాలని సూచించారు. ఛత్తీస్‌గఢ్ నుండి విద్యుత్ తెచ్చుకొనే విషయంలో అధికారులు వెంటనే కార్యరంగంలోకి దిగాలని సూచించారు. సమావేశంలో సిఎంఒ ముఖ్య కార్యదర్శి ఎస్.నర్సింగ్ రావు, ట్రాన్స్‌కో ఎండి రిజ్వీ, జాయింట్ ఎండి కార్తికేయ మిశ్రా, సిఎంఒ అదనపు కార్యదర్శి స్మితా సబర్వాల్ పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం.